RNI-APTEL/2013/48347


# రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

ఆధ్యాత్మిక న్యూస్ పేపర్




A.K.C.Colony, Church Road,
Malkapuram Police Station Backside,
Visakhapatnam, Andhra Pradesh, INDIA.
E-mail : rcf2011mnm@gmail.com. | ✆ : +91-9396235152.

Published from : VISAKHAPATNAM | సంపుటి : 11 | సంచిక : 5 | ఎడిటర్ : ఎస్.నాగేశ్వరరావు (జీవన్) | 2022 మే | పేజీలు : 4 | వెల : అమూల్యం.









మిగతా భాగం 4 వ పేజిలో...


## EDITORIAL
## ఎడిటోరియల్

## అమ్మ లేకపోతే అంధకారమే గాని...

"రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి" పాఠక ఫ్యామిలి కి వందనములతో వ్రాయునది ఏమనగా, మీరంతా బాగున్నారన్నదే మా విశ్వాసము. కారణం మీ కోసం, మేము ప్రార్థిస్తున్నాము గనుక, అలాగే మీరు కూడా మా కోసం ప్రార్థిస్తున్నారని నమ్ముచున్నాము. అందుకై మీకు మా వందనములు.

ఆడ లేక మగ మనిషి భూమి పైకి రావాలంటే మొదట దేవుని ఏర్పాటైతే రెండవది అమ్మ అని చెప్పవచ్చు. కారణం 9 నెలలు బిడ్డను గర్భములో మోసి, ప్రాణాలకు తెగించి పురిటి నొప్పులు నోర్చుకొని బిడ్డకు జన్మనిచ్చేది అమ్మ.

ఆ బిడ్డ పుట్టింది మొదలు ఎంతో అల్లారుముద్దుగా పెంచి, పెద్ద చేసి ప్రయోజకులను చేసి ప్రభువును గూర్చి ప్రకటించే విధముగా తీర్చిదిద్దాలన్నదే అమ్మ ఆరాటం.

అలాంటి అత్యంత విలువైన అమ్మ ప్రేమను చాలాసార్లు నిర్లక్ష్యం చేస్తుంటారు కొంతమంది.

**అలాంటివారికి నా అనుభవ అభిప్రాయం ఇప్పుడు చదవండి.**
**అమ్మలేకపోతే అంధకారమే!!! గాని...**

అమ్మ ఈ మాట మన పెదవులు రెండు తగలకుండా పలకండి, ట్రై చేశారు కదా, అరె అవును అవ్వడం లేదే అని ఆశ్చర్యపోకండి, ప్రపంచములో అది ఏ ఒక్కరికి సాధ్యపడదండి. అమ్మలేని వారి పరిస్థితి ఆ అమ్మ ప్రేమ, ఆదరణ, అమ్మలేని అంధకార జీవితాన్ని అనుభవిస్తున్న వారికే తెలుస్తుంది.

మా అమ్మ మా మధ్యనుండి దూరమై సుమారు సంవత్సరమవటం ఈ సం॥ర కాలములో మా అమ్మ లేకపోతే అంధకారమే అనే సత్యం నాకైతే అనేక సందర్భాలలో ఎదురై కృంగిన సందర్భాలు అనేకం.

ఇది నా వ్యక్తిగత అనుభవం మాత్రమేనని గమనించగలరు. అనేకమంది అమ్మ ప్రేమను అర్థము చేసుకోక అపార్థముతో, అమ్మను చులకన చేస్తున్నవారికి అర్థము కావాలని నా అనుభవములోంచి రాస్తున్నదే ఈ "ఆర్టికల్". అయితే అమ్మకంటే మిన్నగా ప్రేమించే ప్రేమ ఏదైనా వుందా అంటే ఖచ్చితముగా ఉందనే చెప్పాలి. అది కలువరిలో ప్రాణము పెట్టిన **"క్రీస్తు యేసు ప్రేమ"** మాత్రమే.

**ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్మును ఆదరించెదను. యెషయా 66:13.**

తల్లి ప్రేమను నిర్లక్ష్యం చేయకు, అంతకు మించిన క్రీస్తు యేసు ప్రేమను అస్సలు నిర్లక్ష్యము చేయకము. ఇంతకు మించిన ప్రేమ ఇంక ఎక్కడా దొరకదని గమనించు. నీవు కలిగియున్న తల్లిని **నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తల్లిని నీ తండ్రిని సన్మానించు. నిర్గమ॥ 20:12.**

దేవుడు మిమ్మును దీవించును గాక.

జో1 ఏతెంత










**స్వార్థము లేని, కల్మషము లేని, నిస్వార్థమైన ప్రేమ - మన కొరకు ప్రాణము పెట్టిన యేసయ్య ప్రేమ మాత్రమే.**





చిన్న కుమారుడు & పెద్ద కుమారుడు ఫ్యామిలి

దీవెనమ్మ గారి కుటుంబం





RNI-APTEL/2013/48347

రియ

REAL CHRISTIAN FAMILY
రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి
VISAKHAPATNAM

A.K.C.Col
Malkapur
Visakhapa
E-mail : r

అమ్మ జీవన యాత్ర నుంచి మరణ యాత్ర వరకు

## అమ్మ జననం

ఆంధ్రప్రదేశ్, విశాఖజిల్లా, నక్కపల్లి మండలం, రేబాక అనే ఒక చిన్న గ్రామములో గాడిసోములు, గాడి నూకరత్నములకు 3వ సంతానముగా జన్మించి అప్పలనర్స అని నామకరణం చేయబడింది.



శ్రీ శ్రీ దీవెనమ్మ గారి మరపుర

## వివాహము



తూర్పు గోదావరి జిల్లా, తుని మండలం, దొండవాక అనే గ్రామానికి చెందిన సందిపర్తి చిన్నయ్య గారి చిన్న కుమారుడు నూకరాజు గారితో వివాహం జరిగింది.

జననం
05-05-1952

జ్ఞానవంతురాలు త



## సంతానము

సందిపర్తి నూకరాజు, అప్పలనర్సమ్మ లకు 6 గురు సంతానం కలుగగా ఇద్దరు చనిపోయారు, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ప్రభువు కృపలో ప్రభువుని విశ్వసిస్తూ జీవిస్తున్నారు. ఈ నలుగురికి వివాహములు జరిగించబడి బిడ్డలను పొందుకొని దేవునియందు స్థిరులై దీవించబడియున్నారు.

## రక్షణ సాక్ష్యము మరియు పరిచర్య


తల్లి అప్పలనరసమ్మ ప్రభువుని తెలుసుకొని, రక్షణ పొందుకొని దీవెనమ్మగా, తండ్రి నూకరాజు గారు రక్షణ పొంది అబ్రాహాము పాల్‌గా ఆత్మీయ పేర్లు పొందుకొన్నారు. వీరి పెద్ద కుమారుడు జీవన్ ద్వారా జరిగించబడుచున్న జె.సి.హోమ్ పరిచర్యలో పాల్గొనుట, ఇంటిని, భూమిని, బంధువులు, బంధాలను విడిచిపెట్టి సమర్పణతో పరిచర్యలో అడుగుపెట్టారు. దీవెనమ్మ గారు నాటి నుండి చక్కని ప్రార్థనాపరురాలిగా, విశ్వాసవనితగా, పరిచారకురాలిగా ప్రభువునందు ఆత్మీయ ప్రయాణమును కొనసాగించారు.

నీతిమంతురాలిని జ్ఞాపకము

## ఆత్మీయ తల్లిగా

జె.సి.హోమ్ అనే అనాధ పిల్లల ఆశ్రమములో ఉన్న పిల్లలకు అలాగే బేతేల్ చర్చ్ సంఘములో విశ్వాసులకు, ఆత్మీయ తల్లిగా చక్కని ఆత్మీయ పలకరింపుతో పలకరిస్తూ, పిల్లలకు అవసరమైన ఆహారాన్ని సిద్ధపరుస్తూ, వారికి కావల్సిన ఆత్మీయ ప్రోత్సాహాన్ని అందిస్తూ, వాక్యముతో బలపరుస్తూ, అందరిని పురిగొల్పేవారు అనుదినము మానక.





ల్ క్రిస్టియన్ ఫ్యామిలి
ఆధ్యాత్మిక న్యూస్ పేపర్
ony, Church Road,
ram Police Station Backside,
atnam, Andhra Pradesh, INDIA.
MAY-2022
cf2011mnm@gmail.com. | ✆:+91-9396235152.




## ప్రార్థనా పరురాలిగా

దినమునకు ముమ్మారు ప్రార్థించే దానియేలు వలె, రోజుకు 3 గంటలుకు తగ్గకుండా ప్రార్థించేవారు. వారములో 2/3 దినములు ఉపవాసము ఉండి సంఘము కొరకు, సమాజము కొరకు, నశించిపోతున్న ఆత్మల కొరకు, రాజుల కొరకు, అధికారుల కొరకు భారము కలిగి కన్నీటితో మానక ప్రార్థించే గొప్ప ప్రార్థనా యోధురాలు అమ్మ.

## నమ్మకమైన పరిచారకురాలిగా

జె.సి.హోమ్ లో పిల్లలకు చక్కని ఆహారం సిద్ధపరుస్తూ, సంఘమునకు వచ్చే విశ్వాసులకు చక్కని పరిచర్య చేస్తూ సామెతలు 31 లో కనబడే యెహోవా యందు భయభక్తులు కల్గిన స్త్రీ వలె వేకువనే లేచి ప్రార్థన చేసి పిల్లలకు ఉదయకాల, మధ్యాహ్నకాల భోజనము సిద్ధపరచి మరలా పిల్లలు స్కూల్ నుంచి వచ్చేసరికి వేడివేడిగా స్నాక్స్ వంటివి సిద్ధపరిచేది అమ్మ. ఆయా సమయాల్లో పిల్లలకు పిండి వంటలు చేసి పెడుతూ పిల్లలందరికి ఆత్మీయ తల్లిగా నమ్మకమైన పరిచర్య చేస్తూ పరిచర్యలో మాదిరి చూపించి, ఎంత కష్టాన్నైనా సులువుగా చేసుకోవచ్చనే మాదిరి చూపేది అమ్మ.

## అమ్మ లోని సుగుణాలు

కన్న తండ్రిని సంతోషపరిచే కుమార్తెగా, భర్తకు గుణవతియైన భార్యగా, కన్నబిడ్డలకు మరపురాని తల్లిగా, ఆత్మీయులకు అత్యంత ప్రేమను పంచే ఆత్మీయ తల్లిగా, మనుమలు, మనుమరాళ్ళకు అమ్మమ్మగా, నానమ్మగా (అవ్వగా) అందరికి అన్ని విధాలుగా ఆధరాభిమానములను పంచిపెట్టి పరమునకు కొనిపోబడిన అమ్మ దీవెనమ్మ గారు.

సుమారు 69 సం॥రాలు జీవించి తన మరణమునకు ముందే ప్రభువు నొద్ద నుండి ప్రభువు పిలుపును పొందుకొన్నట్లు దర్శనములో తెలుసుకొని, ఆ ప్రకారమే ప్రభువునందు మృతినొందిన వారు ధన్యులు అనే వాక్య ప్రకారం, మాట్లాడుతూనే నా సమయము అయిపోయింది, నేను దేవుని యొద్దకు వెళ్తున్నాను అని ముందుగానే చెప్పి మరణించారు అమ్మ. నా పరుగు కడ ముట్టించితిని, మంచి పోరాటమును పోరాడి పరలోక పిలుపు పొందుకొని పరమునకు చేరిన గొప్ప అమ్మ మా అమ్మ దీవెనమ్మ గారు.

అమ్మ గారు విడిచి వెళ్ళిన కుటుంబ ఆదరణ కొరకు, పరిచర్య కొరకు దయతో మీ అనుదిన ప్రార్థనలో జ్ఞాపకం చేసుకొనిగలరని మనవి.




పెద్ద కుమార్తె & ఫ్యామిలి


చిన్న కుమార్తె & ఫ్యామిలి

:: కుటుంబ సభ్యులు ::

భర్త : **నూకరాజు (అబ్రాహాము పాల్)** గారు

పెద్ద కుమార్తె : సత్యవతి
పెద్ద అల్లుడు : సత్తిబాబు (లేట్)
మనుమలు : సురేష్, డేవిడ్

చిన్న కుమారుడు : ఈశ్వరావు (మోషే)
చిన్న కోడలు : శివలక్ష్మి (సప్పీరా)
మనుమడు : జోయసన్, జాన్‌సన్

చిన్న కుమార్తె : కుమారి
చిన్న అల్లుడు : సత్తిబాబు
మనుమడు : శ్యామ్
మనుమరాలు : ప్రైజి

పెద్ద కుమారుడు : నాగేశ్వరరావు (జీవన్)
పెద్ద కోడలు : జయ ప్రభావతి
మనుమరాళ్ళు : జాయసీ & జెస్సీ
మనుమడు : జెర్మిసన్



# చిన్న పాలా!

## బిషప్. డా॥ ఎర్నెస్ట్ పాల్ కొమానపల్లి గారు

## భాగం - 4

1వ పేజి మిగతా భాగం...

**(గత సంచిక తరువాయి భాగం)**

ఆనాడే దేవుని సేవకై పిలుపును పొందాడు. తన 30వ ఏట లేసు వ్యాపారం వదిలి, దేవుని పిలుపునకు లోబడి సువార్త ప్రకటించుటకై తిరిగి ఆత్మతీవ్రతతో ఇంటికి రాగా – తల్లిదండ్రులు కుమారుని చూచి, ఆయన మాటలు విని, దిగ్భ్రాంతి చెందారు. కుటుంబ భారం మోయవలసిన పెద్దకుమారుడు వ్యాపారం వదిలి, దేవునిసేవ చేయుట వారికి ఇష్టము లేనందున సుదర్శన్ జోసెఫ్‌గారి కుటుంబాన్ని బయటికి పంపివేసారు. అప్పటికే వారికి ముగ్గురు పిల్లలు కమల, జాన్, ఎర్నెస్ట్‌లు. చిన్న పిల్లలతో ఒక చిన్న పాకలోనికి నివాసం మార్చి, సువార్త



పూరి గుడిసె

సేవార్థమై తమ జీవితాలను ప్రతిష్ఠించుకొన్నారు.

కుటుంబస్తులు, బంధువులు, గోదావరి డెల్టా సంఘము పరిశుద్ధాత్మ నింపుదలను గూర్చిన సుదర్శన్ జోసెఫ్‌గారి క్రొత్త బోధను విని వెక్కిరించారు. తరువాత వెలివేసారు. అయినా ఆయన అనేకచోట్ల తిరిగుచు వాక్యము ప్రకటించారు. అనేక కష్టాలు అనుభవించారు. పెద్ద కుమార్తె కమల పోషణలేక అనారోగ్యముతో 5వ యేట చనిపోయింది. అయినా దేవుని మీద భారం వేసి గోదావరి జిల్లాలన్నిటిలోను సంచరిస్తూ పరిశుద్ధాత్మ బాప్తీస్మమును గూర్చి ప్రకటించారు. మిరియమ్మగారు కూడా పరిశుద్ధాత్మాభిషేకం పొంది, సేవలో ఏకీభవించింది. రాత్రి సమయాలలో లేసు అల్లి వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని పోషించింది.

తెల్లవారుజామున లేచి ప్రార్థనలో గడిపి, వంటచేసి, పిల్లలను స్కూలుకు పంపి, మోకాళ్ళూని కొన్ని గంటలు ప్రార్థనలో గడిపేది. ఆమె కన్నీటి ప్రార్థనలే ఆ కుటుంబానికి వెలుగు చూపింది. ప్రార్థన ముగిసిన తరువాత ఆమె ముందున్న నేల కన్నీటితో తడిసి ఉండేది. కన్నీటి ప్రార్థన వారి సేవను ఫలింపజేసింది. నశించు ఆత్మల కొరకు, రోగుల కొరకు, దురాత్మల చేత పీడింపబడుచున్న వారి కొరకు కన్నీళ్ళతో ప్రార్థించి అనేకులకు రక్షణ, స్వస్థత, విడుదలకు కారకురాలయింది. ఆమె ఎడతెగక చేసిన కన్నీటి ప్రార్థన వారి కుటుంబాలను ఆశీర్వాదములకు వారసులను చేసింది. కుటుంబస్తులందరూ రక్షణ పొంది, పరిశుద్ధాత్మతో నింపబడి పెంతెకోస్తు సంఘస్థాపనలో బలమైన స్తంభాలుగా నిలిచారు. కూటాలు ఏర్పాటు చేసినప్పుడు సుదర్శన్ జోసఫ్‌గారు ఇంగ్లీషు, ఉర్దూ, హిందీలలో ప్రసంగాలను తెలుగులోనికి తర్జుమా చేసేవారు. ఆయన గొప్ప గాయకుడు, హార్మోనియం మీద పాటలు పాడేవారు. క్రైస్తవ నాటకాలలో నటించేవారు.

సుదర్శన్ జోసఫ్ గారికి పండ్రెండు మంది సంతానం. నలుగురు చిన్నప్పుడే చనిపోయారు కాని విశ్వాసము సన్నగిల్లలేదు. క్రమేనా సంఘము బలపడింది.

ఒక సంవత్సరం అంతర్వేదిపాలెం బైబిల్ స్కూలుకు వెళ్ళగా ఎర్నెస్ట్‌గారికి 5వ ఏట టైఫాయిడ్ జ్వరం సోకింది. ఆ దినాలలో పెంతెకోస్తువారు మందులు వేసికొనేవారు కాదు. విశ్వాసులైన ఆ తల్లిదండ్రులు రేయింబవళ్ళు ప్రార్థించారు. ఎంతకూ జ్వరము తగ్గలేదు. చాలా దినములైన తరువాత ఇక బ్రతుకుతాడనే ఆశ లేనప్పుడు "ప్రభువా ఇతడు నీ బిడ్డ. నీ సేవకు ప్రతిష్ఠించుచున్నాము. వీనిని స్వస్థపరుచుము" అని సమర్పించారు. వెంటనే జ్వరము తగ్గి, ఎర్నెస్ట్ గారు లేచి కూర్చున్నాడు.

బైబిల్ స్కూలు ముగిసిన తరువాత సుదర్శన్ జోసెఫ్ గారు బోధకు బయలుదేరారు. మిరియమ్మగారు ఉపవాస ప్రార్థనలతో ఆయన సేవను బలపర్చింది. ప్రతినెల మొదటి మూడు రోజులు ఉపవాస ప్రార్థన. రోజుకు ఆరు గంటలు ప్రార్థించేది, గొప్ప విశ్వాస జీవితం జీవించింది.

సుదర్శన్ జోసెఫ్ మిరియాంగార్ల సంతానం విశ్వాసమును క్రియారూపములో రుచి చూచారు. ప్రతిరోజు ఏదో ఒక అద్భుతం జరగటం, ప్రార్థనకు ప్రతిఫలం పొందటం చూచి పిల్లలు కూడ దేవునియందు విశ్వాసములో ఎదిగారు. తల్లిదండ్రులు మాదిరి జీవితము వలన కూడా విశ్వాసములో స్థిరపడ్డారు. పిల్లలు ఎక్కువమంది ఉండుటవలన అద్దె ఇల్లు దొరకుట కష్టమయింది. మిరియమ్మగారు అల్లిన లేసు అమ్మి, వచ్చిన డబ్బు కూడబెట్టి ఒక స్థలము కొన్నారు. ఇల్లు కట్టుటకు ఇటుకలు ఇతర సామాగ్రి సమకూర్చుకొన్నారు. అయితే ఒక రాత్రి ప్రభువు సుదర్శన్ జోసెఫ్ గారితో – "నా మందిరము నీవు ముందుగా కట్టు నీ ఇల్లు నేను కట్టుదును" అని తెలియపరిచారు. ఆ విధముగా **'బేతేల్' మందిరము** కట్టారు. తరువాత గొప్ప అద్భుతం జరిగింది!. మిరియమ్మగారు లేసు



బేతేల్ చర్చ్, దీనిని నూతనపర్తి సోదరుల కుటుంబము నడిపించుచున్నారు


# MIRIAM
## CHILDREN'S HOME

(only for Girls) ఆడపిల్లలకు మాత్రమే

పూర్తిగా తల్లిదండ్రులు లేని (లేక)
తల్లిగాని తండ్రిగాని లేని ఆడపిల్లలను ఈ హోమ్‌లో చేర్పించి
వారికి బంగారు భవిష్యత్‌ను అందించుటకు ఇప్పుడే సంప్రదించండి...

**MOSES : ✆ 8897097772.**

Bishop Ernest P.Komanapalli Campus, Manna Church,
Srinagar, GAJUWAKA, VISAKHAPATNAM.


అమ్మిన డబ్బుతో కొంతకాలం క్రితం ఒక స్థలము కొన్నారు. దానికి గొప్ప వెల వచ్చుటకు ప్రభువు సహాయం చేసారు గనుక చక్కని పెంకుటిల్లు కట్టుకొన్నారు.



పెంకిటిల్లు

సుదర్శన్ జోసెఫ్‌గారు పిల్లలను చాలా క్రమశిక్షణలో పెంచారు. వారి విద్యాభ్యాసమంతా దేవుని సేవ చేయుటకొరకే అని తల్లి వారికి నేర్పించింది. వేకువజామునే అందరిని లేపి స్తుతి ఆరాధన, ప్రార్థనలతో, వాక్యపఠనముతో దినచర్య ప్రారంభమై, రాత్రి పడకకు వెళ్ళే ముందు మరల కుటుంబ ప్రార్థనతో ముగించేవారు. పిల్లలంతా తల్లిదండ్రులతో కలిసి సమీపంలో జరిగే గృహకూడికలకు, వీధి కూటాలకు వెళ్ళి పాటలు పాడుట, డ్రమ్ము కంజర్లు కొట్టుటలో తోడ్పడేవారు. మగపిల్లలు ఎదిగిన తరువాత సైకిలుకు డ్రమ్ము, పెట్రోమ్యాక్సులైట్లు కట్టుకొని తండ్రితో వెళ్ళి



సైకిలు


మీటింగులలో సహాయం చేసేవారు. ఉపవాస ప్రార్థనలో రేయింబవళ్ళు గడుపుట నేర్పారు. సాతాను కుయుక్తులకు, లోకాశలకు, లొంగకుండా జాగ్రత్తపడాలని నేర్పారు. అల్లరితో కూడిన ఆటపాటలు, సినిమాలు ఆత్మీయ జీవితమునకు ఆటంకాలని గట్టిగా బోధించారు.

ప్రతి మాసములో మొదటి మూడు రోజులు శుక్ర, శని, ఆదివారము సంఘములో ఉపవాస కూటాలు జరిపేవారు. పెద్దలు, చిన్నలు యౌవనస్తులంతా వాటిలో పాల్గొని ప్రార్థన విజ్ఞాపనలు చేసేవారు. ఈ ప్రత్యేక కూటాలలో పరిశుద్ధాత్మ క్రుమ్మరింపు, భాషలు మాట్లాడుట, వాటికి అర్థము చెప్పుట, ప్రవచనములు, దర్శనాలు చూచుట వంటి కార్యాలు జరుగుచుండేవి. పెంతెకోస్తు సంఘాలలో ఇవి వాడుక. సుదర్శన్ జోసెఫ్ గారు మీటింగు నడుపుచండగా మిరియాం తన పిల్లలు బయట ఆటలు ఆడకుండా ప్రార్థనలో ఉండేటట్లు చూచేవారు. ఈ విధమైన క్రమశిక్షణయే వారి సంతానమంతా దైవసేవకు అంకితమగుటకు దారి తీసింది. ఎర్నెస్ట్‌గారు బాల్యంలో ఒకరోజు అన్న జాన్‌తో కలిసి స్కూలుకు వెళ్ళాడు.

### అధ్యాయము – 3

**"చదువువాడు పరుగెత్తుచు చదువ వీలగునట్లు ఆ దర్శన విషయమును పలకమీద స్పష్టముగా వ్రాయుము. ఆ దర్శన విషయము నిర్ణయకాలమున జరుగును". – హబక్కూకు 2:2**

ఎర్నెస్ట్ పాల్ 13వ ఏట ఒక శనివారం గుడిలో ప్రార్థనలో ఉండగా, ఒక దర్శనము చూచి తన జీవితమును ప్రభువు సేవకు సమర్పించారు. దర్శనములో "ఒక దేవదూత తన యొద్దకు వచ్చుట చూచాడు. ఇంకను తేరి చూడగా ఆమె చనిపోయిన తన సోదరి కమలగా గుర్తించాడు. ఆమె దగ్గరకు వచ్చి ఎర్నెస్ట్ చేయి పట్టుకొని నరకమునకు తీసికొని వెళ్ళింది. అక్కడ భీకరంగా మండుచున్న అగ్నిగుండం,



దానిలో భీభత్సంగా కేకలువేస్తూ, బాధతో విలవిల లాడుచున్న మనుష్యులను చూచి భయపడ్డాడు.

(తరువాయి భాగం వచ్చే సంచికలో...)

*Printed, Published , Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital, Heaven way Road, Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Cell : 9396235152*
*Printing : RATNA OFFSET PRINTERS.*